RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేషణనేత్రం

ఎడిటర్ : గోల్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 104 | బుధవారం 19 ఆగస్టు 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



అయోధ్య రామ మందిరం విరాళాల కేసు..

## చంపత్ రాయ్‌కు సిట్ క్లీన్‌చిట్..!

అయోధ్య రామ మందిరం విరాళాల కేసులో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ మాజీ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్‌కు యూపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) క్లీన్ చిట్ ఇచ్చినట్లు సమాచారం.

వివరాలు 2లో..



విద్యార్థులపై ఏకే-47తో కాల్పుల ఘటన..

## సుప్రీంకోర్టులో బిహార్ ప్రభుత్వం అఫిడవిట్..

నీట్-యూజీ పేపర్ లీక్ నిరసనల్లో విద్యార్థులపై పోలీసులు కాల్పులు జరపడం నిజమేనని సుప్రీంకోర్టుకు బిహార్ ప్రభుత్వం తెలిపింది. జులై 25న సివాన్‌లో జరిగిన ఈ కాల్పుల్లో ఎవరూ తీవ్రంగా గాయపడలేదని స్పష్టం చేసింది. ఆందోళనకారుల మధ్య కానిస్టేబుల్ చిక్కుకుపోవడంతో ఏకే-47తో కాల్పులు జరపాల్సి వచ్చిందని కోర్టు దృష్టికి తెచ్చింది. ఈ మేరకు అఫిడవిట్ ద్వారా సుప్రీంకోర్టుకు కీలక విషయాలను వెల్లడించింది.

మీరు చేసిన తప్పులకి ప్రజలకు

# ఎందుకు శిక్ష..

- రాష్ట్ర పాలన పిచ్చోడి చేతిలో రాయిలా మారింది
- సారీ అని పొంగులేటి చెప్తే సరిపోతుందా?
- ఏ పని కావాలన్నా 30% కమీషన్ అడుగుతున్నారు'
- వెంటనే మంత్రి పదవికి రాజీనామా చేయాలి
- ప్రభుత్వ టోల్ ఫ్రీ నంబర్ పనిచేయట్లేదు.
- పొంగులేటిపై హరీశ్ ఫైర్



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈరోజు(మంగళవారం) మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి తుగ్లక్ నిర్ణయాలతో రాష్ట్ర పాలన పిచ్చోడి చేతిలో రాయిలా మారిందని వ్యాఖ్యానించారు. రాత్రికి రాత్రే కాలనీల్లో ప్రభుత్వం అమ్మిన భూములు, హెచ్ఎండీఏ అమ్మిన భూములను కూడా నిషేధిత జాబితాలో పెట్టారని మండిపడ్డారు. 'మీరు చేసిన తప్పులకి ప్రజలకు ఎందుకు శిక్ష? పొంగులేటి శ్రీనివాసరెడ్డి.. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలు నా చేతిలోకి రావాలని ఈ నిర్ణయం తీసుకున్నారు. అధికారులు తప్పు చేశారు.. సారీ అని పొంగులేటి చెప్తే సరిపోతుందా? ఇది 30% గవర్నమెంట్... ఏ పని కావాలన్నా 30% కమీషన్ అడుగుతున్నారు' అంటూ విరుచుకుపడ్డారు.

వార్త 2లో

హరీశ్‌రావు కాదు..

# అబద్ధాల రావు..

- కొండను తవ్వి ఎలుకను పట్టారు
- దాన్ని గొప్పగా చెప్పుకుంటున్నారు
- సాఫ్ట్ కాపీ అప్‌లోడ్ చేయకపోవడం వల్ల తప్పు జరిగింది
- ఆ భూములను 22ఏ నుంచి తొలగిస్తాం..
- విమర్శలు చేసే ముందు బుర్ర కూడా ఉపయోగించాలి
- మంత్రి పొంగులేటి సెటైర్లు



వార్త 2లో

మాజీ మంత్రి హరీశ్‌రావుపై తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శలు గుప్పించారు. హరీశ్‌రావు కాదు ఆయన అబద్దాల రావు అని ఎద్దేవా చేశారు. 22ఏ లో ఆయన కొండను తవ్వి ఎలుకను పట్టారని.. దాన్ని గొప్పగా చెప్పుకుంటున్నారని సెటైర్లు గుప్పించారు. ఈరోజు (మంగళవారం) మంత్రి పొంగులేటి మాట్లాడారు. గతంలో సాఫ్ట్ కాపీ అప్‌లోడ్ చేయకపోవడం వల్ల తప్పు జరిగిందని తామే గుర్తించామని పేర్కొన్నారు.



మహాత్మా గాంధీ

## ఆలపించిన గేయాన్నే నేనూ పాడాను: ఖర్గే

కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో వందేమాతర గేయం ఆలాపనపై వివాదం అంతకంతకూ ముదురుతోంది. అయితే, పార్టీ అధ్యక్షుడు ఖర్గే మాత్రం తమ తీరు ను సమర్థించుకునే ప్రయత్నం చేశారు. 2

ఆ భూములను లాక్కుంటే..

# చూస్తూ ఊరుకోం..



2

తాము అధికారంలోకి వస్తే 'భూలక్ష్మి' పేరుతో పేదలకు భూమి పంపిణీ చేస్తామని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. పేదల భూములను రేవంత్‌రెడ్డి సర్కార్ లాక్కుంటే.. చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈరోజు (మంగళవారం ) హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ టీఆర్ఎస్ కార్యాలయంలో కవిత మీడియాతో మాట్లాడారు. ప్రశ్నించారు.



2

వన్ వే కి సహకారం

## అందిస్తున్నందుకు ధన్యవాదములు: సీపీ సజ్జనార్

వాచ్- సిటీ ప్రాజెక్టులో భాగంగా రూ.1300 కోట్ల వ్యయంతో కేబీఆర్ పార్కు చుట్టూ ఫ్లైఓవర్‌ల నిర్మాణ పనులు జరుగుతున్నాయి.

కేబీఆర్ చుట్టూ వన్‌వే..

# వాహనదారుల్లో గందరగోళం



కేబీఆర్ చుట్టూ ట్రాఫిక్ పోలీసులు వన్‌వే అమలు చేయడంతో వాహనదారుల్లో గందరగోళం కొనసాగుతోంది. ఎటు వెళ్లాలో తెలియక వాహనదారులు తికమక పడుతున్నారు. దారి తెలియక కొందరు రాంగ్ రూట్‌లోకి వెళ్తున్నారు. కేబీఆర్ వన్‌వే ఎఫెక్ట్‌తో ఉదయం నుంచే ట్రాఫిక్ కష్టాలు ఎక్కువ అయ్యాయి. ట్రాఫిక్‌లో చిక్కుకుని సైరన్లు, హారన్‌లతో వాహనదారులు హోరెత్తిస్తున్నారు. వాహనదారులు ట్రాఫిక్ పోలీసుల సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.

వార్త 2లో



## పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు ఊరట.. సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు



2

బీజేపీకి అనుబంధ సంస్థగా మారిన

# ఎన్నికల సంఘం: టీపీసీసీ చీఫ్

2014లో కొలువుదీరిన నాటి నుంచి రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుందంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. ఎన్నికల కమిషన్ కూడా బీజేపీకి అనుబంధ సంస్థగా మారిందని విమర్శించారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన మాట్లాడుతూ.. తాము ప్రతి ఓటు హక్కు కాపాడాలని చూస్తున్నామని అన్నారు. ఎన్నికల సంఘం గైడ్‌లైన్స్‌తో చాలా నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈసీ ఉదాసీనంగా చూడటం కరెక్ట్ కాదని అభిప్రాయపడ్డారు. తెలంగాణ 3.38 కోట్ల ఓట్లు ఉన్నాయని గుర్తు చేశారు. ఎస్‌బీడీల పేరుతో 22 శాతం ఓట్లు తొలగించారని చెప్పారు.

# అయోధ్య రామ మందిరం విరాళాల కేసు.. చంపత్ రాయ్‌కు సిట్ క్లీన్‌చిట్..!

లఖ్‌నవూ: అన్వేషనేత్రం ప్రతినిధి

అయోధ్య రామ మందిరం విరాళాల కేసులో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ మాజీ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్‌కు యూపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) క్లీన్ చిట్ ఇచ్చినట్లు సమాచారం. ఆయనతో పాటు.. ట్రస్ట్ మాజీ సభ్యుడు అనిల్ మిశ్రాకు కూడా క్లీన్‌చిట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. చంపత్ రాయ్‌కు విరాళాల చోరీ కేసుతో ఎలాంటి సంబంధం లేదని సిట్ తన తొలి నివేదికలో పేర్కొన్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. సిట్ తన నివేదికను రాష్ట్ర హోంశాఖకు ఇవ్వగా.. ఈ నివేదిక పరిశీలన అనంతరం తదుపరి చర్యల కోసం శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్‌కు అందించినట్లు సమాచారం.యూపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ నివేదికలో చంపత్ రాయ్‌తో పాటు మాజీ ట్రస్ట్ సభ్యుడు అనిల్ మిశ్రా పేర్లు కూడా లేవని సమాచారం. అయితే, విరాళాల వ్యవహారంలో అవకతవకల ఆరోపణల నేపథ్యంలో వీరిద్దరూ జూన్ 27న ట్రస్ట్‌లోని తమ పదవులకు రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఆ తరువాత జరిగిన పరిణామాల నేపథ్యంలో శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అభ్యర్థన మేరకు సీఎం యోగి ఆదిత్యనాథ్ ఆదేశాలతో జూన్ 13న తొలి సిట్‌ను ఏర్పాటు చేశారు. లక్నో డివిజనల్ కమిషనర్ విజయ్ విశ్వాస్ పంత్ నేతృత్వంలో ఈ బృందం దర్యాప్తు చేపట్టింది.

### సుప్రీంకోర్టు పర్యవేక్షణలో మరో సిట్..

రామ మందిర విరాళాల దుర్వినియోగం ఆరోపణలపై సుప్రీంకోర్టు ఆధ్వర్యంలో మరో ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) విచారణ నిర్వహిస్తోంది. దర్యాప్తును వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సుప్రీంకోర్టు సోమవారం సిట్‌ను ఆదేశించింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జయమల్య బాగ్చి, జస్టిస్ వి. మోహన్‌లతో కూడిన ధర్మాసనం.. దర్యాప్తు పురోగతిని వివరిస్తూ సీల్డ్ కవర్‌లో స్టేటస్ రిపోర్ట్ సమర్పించాలని సిట్‌ను ఆదేశించింది. ఫోరెన్సిక్ ఆడిటర్‌తో కూడిన సిట్ నివేదికను ముందుగా కోర్టు పరిశీలిస్తుందని, అనంతరం దాన్ని కేసులోని సంబంధిత పక్షాలతో పంచుకోవాలా వద్దా అనే విషయంపై నిర్ణయం తీసుకుంటామని ధర్మాసనం తెలిపింది. దర్యాప్తు నాణ్యత, పారదర్శకతను మెరుగుపరిచేందుకు పిటిషనర్లు, ఇతర ప్రజాహిత వ్యక్తులు ఇచ్చే సూచనలను నిష్పక్షపాతంగా పరిశీలించాలని సిట్‌కు కోర్టు సూచించింది.

# హరీశ్‌రావు కాదు.. అబద్దాల రావు..

కొండను తవ్వి ఎలుకను పట్టారు

దాన్ని గొప్పగా చెప్పుకుంటున్నారు

సాఫ్ట్ కాపీ అప్‌లోడ్ చేయకపోవడం వల్ల తప్పు జరిగింది

ఆ భూములను 22ఏ నుంచి తొలగిస్తాం..

విమర్శలు చేసే ముందు బుర్ర కూడా ఉపయోగించాలి

మంత్రి పొంగులేటి సెటైర్లు



హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

మాజీ మంత్రి హరీశ్‌రావుపై తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శలు గుప్పించారు. హరీశ్‌రావు కాదు ఆయన అబద్దాల రావు అని ఎద్దేవా చేశారు. 22ఏ లో ఆయన కొండను తవ్వి ఎలుకను పట్టారని.. దాన్ని గొప్పగా చెప్పుకుంటున్నారని సెటైర్లు గుప్పించారు. ఈరోజు (మంగళవారం) మంత్రి పొంగులేటి మాట్లాడారు. గతంలో సాఫ్ట్ కాపీ అప్‌లోడ్ చేయకపోవడం వల్ల తప్పు జరిగిందని తామే గుర్తించామని పేర్కొన్నారు.

### ఆ భూములను 22ఏ నుంచి తొలగిస్తాం..

హరీశ్‌రావు ఎత్తు పెరగడం కాదని.. విమర్శలు చేసే ముందు బుర్ర కూడా ఉపయోగించాలని మంత్రి వ్యగ్యంగా మాట్లాడారు. ఎవరికీ అన్యాయం జరగనివబోమని అన్నారు. ప్రభుత్వ భూములు కాకపోతే కచ్చితంగా వాటిని 22ఏ నుంచి తొలగిస్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో మాదిరిగా తాము బుకాయించడం లేదని చెప్పారు. కేంద్రం, ఎన్నికల సంఘం, బీఆర్ఎస్ కలిసి ఓట్లను తొలగించే కుట్రను చేస్తున్నాయని.. వారి పప్పులు ఉడకనివ్వబోమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు.

# విద్యార్థులపై ఏకే-47తో కాల్పుల ఘటన.. సుప్రీంకోర్టులో బిహార్ ప్రభుత్వం అఫిడవిట్..

బిహార్: అన్వేషనేత్రం ప్రతినిధి

నీట్-యూజీ పేపర్ లీక్ నిరసనల్లో విద్యార్థులపై పోలీసులు కాల్పులు జరపడం నిజమేనని సుప్రీంకోర్టుకు బిహార్ ప్రభుత్వం తెలిపింది. జులై 25న సివాన్‌లో జరిగిన ఈ కాల్పుల్లో ఎవరూ తీవ్రంగా గాయపడలేదని స్పష్టం చేసింది. ఆందోళనకారుల మధ్య కానిస్టేబుల్ చిక్కుకుపోవడంతో ఏకే-47తో కాల్పులు జరపాల్సి వచ్చిందని కోర్టు దృష్టికి తెచ్చింది. ఈ మేరకు అఫిడవిట్ ద్వారా సుప్రీంకోర్టుకు కీలక విషయాలను వెల్లడించింది.ఈ సందర్భంగా జులై 25న నిరసనల్లో సివాన్‌లోని జేపీ చౌక్ వద్ద నిరసనకారుల మధ్య కానిస్టేబుల్ అభిషేక్ కుమార్ చిక్కుకున్నాడని బిహార్ ప్రభుత్వం పేర్కొంది. వారి నుంచి తప్పించుకునేందుకు కానిస్టేబుల్ ఏకే-47తో గాలిలోకి నాలుగు రౌండ్లు కాల్పులు జరిపాడని తెలిపింది. మరోవైపు, నిరసనకారులను చెదరగొట్టేందుకు హతి చౌక్ సమీపంలో అసిస్టెంట్ సబ్-ఇన్‌స్పెక్టర్ నిలేశ్ కుమార్ సింగ్ కూడా 9ఎంఎం పిస్టల్‌తో రెండు రౌండ్లు కాల్పులు జరిపారని చెప్పుకొచ్చింది. పోలీసుల చర్యలో ముగ్గురు ఆందోళనకారులకు చిన్నపాటి తుపాకీ గాయాలయ్యాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే, వారు ఏకే-47 బుల్లెట్లతో గాయపడలేదని తేల్చిచెప్పింది. అలాగే, కానిస్టేబుల్ కాల్పులు జరిపిన ప్రదేశంలో ఎవరూ గాయపడలేదని పేర్కొంది.మరోవైపు, కానిస్టేబుల్ అభిషేక్ కుమార్‌ను సస్పెండ్ చేశామని, అతను శాఖాపరమైన విచారణను ఎదుర్కొంటున్నాడని అఫిడవిట్‌లో బిహార్ ప్రభుత్వం తెలిపింది. ఆరోజు భద్రతా దళాలు సంయమనం పాటించాయని.. నిరసనకారులకు ఎలాంటి హాని కలిగించేందుకు ప్రయత్నించలేదని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా విద్యార్థులపై విపరీతమైన బలప్రయోగం చేయలేదనీ వివరించింది. ప్రభుత్వ ఆస్తుల నష్టం, అధికారులపై దాడులకు నిరసనల్లో చేరిన అసాంఘిక శక్తులే కారణమని ప్రభుత్వం ఆరోపించింది. అలాగే నిరసనలకు సంబంధించిన జిల్లాల వారీ వివరాలనూ సుప్రీంకోర్టుకు సమర్పించింది.కాగా, కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఉద్యమం సందర్భంగా విద్యార్థులపై పోలీసులు దురాగతాలకు పాల్పడ్డారని ఆగస్టు 17న ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది. దీనికి ప్రతిస్పందనగా బిహార్ ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసింది.

# మీరు చేసిన తప్పులకి ప్రజలకు ఎందుకు శిక్ష..

రాష్ట్ర పాలన పిచ్చోడి చేతిలో రాయిలా మారింది

సారీ అని పొంగులేటి చెప్తే సరిపోతుందా?

ఏ పని కావాలన్నా 30% కమీషన్ అడుగుతున్నారు'

వెంటనే మంత్రి పదవికి రాజీనామా చేయాలి

ప్రభుత్వ టోల్ ఫ్రీ నంబర్ పనిచేయట్లేదు.

పొంగులేటిపై హరీశ్ ఫైర్

మల్కాజిగిరి, అన్వేషనేత్రం ప్రతినిధి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈరోజు(మంగళవారం) మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి తుగ్లక్ నిర్ణయాలతో రాష్ట్ర పాలన పిచ్చోడి చేతిలో రాయిలా మారిందని వ్యాఖ్యానించారు. రాత్రికి రాత్రే కాలనీల్లో ప్రభుత్వం అమ్మిన భూములు, హెచ్‌ఎండీఏ అమ్మిన భూములను కూడా నిషేధిత జాబితాలో పెట్టారని మండిపడ్డారు. 'మీరు చేసిన తప్పులకి ప్రజలకు ఎందుకు శిక్ష? పొంగులేటి శ్రీనివాసరెడ్డి.. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలు నా చేతిలోకి రావాలని ఈ నిర్ణయం తీసుకున్నారు. అధికారులు తప్పు చేశారు.. సారీ అని పొంగులేటి చెప్తే సరిపోతుందా? ఇది 30% గవర్నమెంట్... ఏ పని కావాలన్నా 30% కమీషన్ అడుగుతున్నారు' అంటూ విరుచుకుపడ్డారు.రేవంత్ రెడ్డి ఇల్లు నిషేధిత జాబితాలో ఉందని.. మరి సీఎం ఎక్కడ మీసేవకు వెళ్లి దరఖాస్తు చేసుకున్నారో చెప్పాలని మాజీ మంత్రి డిమాండ్ చేశారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల ప్రజలు రిజిస్టర్ ఆఫీస్ చుట్టూ.. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన దుస్థితి నెలకొందని మండిపడ్డారు. పొంగులేటి నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నిషేధిత భూములతో పాటు ప్రభుత్వ భూములు, అసైన్మెంట్ భూములను కాజేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. నిషేధిత జాబితాల నుంచి తొలగించిన భూముల లిస్టును పబ్లిక్ డొమైన్‌లో పెట్టాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, పొంగులేటి కలిసి కుట్ర చేస్తున్నారని.. తప్పు వారు చేసి అధికారులపై నెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.'అధికారులూ జాగ్రత్త.. మీరు తప్పు చేస్తే రేపు మీరే బలవుతారు. మీ కమీషన్ల కోసం పెన్ను పోటుతో ప్రజల జీవితాలను బలి చేయొద్దు. రేపు ఎప్పుడు అసెంబ్లీ పెట్టినా నిషేధిత భూములపై ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ నిలదీస్తుంది.. ప్రజలకు అండగా ఉంటుంది. ప్రజల ఆస్తులపై మీ ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తామంటే పాతర వేస్తారు. ప్రభుత్వ టోల్ ఫ్రీ నంబర్ పనిచేయట్లేదు... మీ జనతా గ్యారేజ్ తెలంగాణ భవన్ ఎప్పుడూ మీకోసం తెరిచే ఉంటుంది' అని హరీశ్ రావు పేర్కొన్నారు.

# మహాత్మా గాంధీ ఆలపించిన గేయాన్నే నేనూ పాడాను: ఖర్గే

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో వందేమాతర గేయం ఆలాపనపై వివాదం అంతకంతకూ ముదురుతోంది. అయితే, పార్టీ అధ్యక్షుడు ఖర్గే మాత్రం తమ తీరును సమర్థించుకునే ప్రయత్నం చేశారు. జాతిపిత మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ పాడిన గేయాన్నే తాను ఆలపించానని మంగళవారం ఖర్గే స్పష్టం చేశారు.అప్పటి పాటను పాడటం నేరమే అయితే కేంద్రం ఆ దివంగత నేతలపై కూడా కేసులు పెట్టాలని వ్యాఖ్యానించారు. 'గాంధీ, నెహ్రూ, పటేల్ జన్మించకముందే భారత్ జాతీయ గేయాలు ఏవో నిర్ణయిస్తూ కాంగ్రెస్ ఒక తీర్మానాన్ని పాస్ చేసింది. మీరు చెప్పినదల్లా జాతీయ ప్రమాణికం అయిపోదు. ఇలాగైతే రేపు మరో ప్రభుత్వం అధికారంలో వచ్చి చెప్పేది కూడా రూల్ అయిపోవచ్చు. 90 ఏళ్లుగా వస్తున్న ఆనవాయితీనే మేమూ కొనసాగిస్తున్నాము' అని ఖర్గే అన్నారు.ఇక దక్షిణ గోవాలో తాజాగా జరిగిన ఓ ర్యాలీలో కూడా ఖర్గే బీజేపీ, ఆర్ఎస్ఎస్‌పై మండిపడ్డారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ పాత్ర ఏంటో చెప్పాలని సవాలు విసిరారు.

# మల్లిఖార్జున ఖర్గే గారికి బీజేపీ క్షమాపణ చెప్పాలి

టీపీసీసీ ఎస్సీ డిపార్టుమెంట్ రాష్ట్ర వైస్ చైర్మన్ మందుల సూర్యకిరణ్ డిమాండ్

ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు, గౌరవనీయులు శ్రీ మల్లిఖార్జున ఖర్గే గారు పాల్గొన్న సమావేశం జరిగిన ప్రాంతాన్ని గంగాజలంతో శుభ్రం చేసి అవమానించిన బీజేపీ నాయకులను కఠినంగా శిక్షించాలని, అలాగే ఖర్గే గారికి బీజేపీ నాయకులు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని టీపీసీసీ ఎస్సీ డిపార్టుమెంట్ రాష్ట్ర వైస్ చైర్మన్ మందుల సూర్యకిరణ్ డిమాండ్ చేశారు.మంగళవారం అర్వపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన ధర్నాలో పాల్గొని ఆయన ప్రసంగించారు. దేశంలో దళితుల హక్కుల కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, సామాజిక న్యాయం కోసం అనేక సంవత్సరాలుగా పోరాడుతున్న ఒక జాతీయ నాయకుడిని అవమానించడం అత్యంత బాధాకరమైన విషయమని ఆయన అన్నారు."ఒక జాతీయ నాయకుడికే ఇలాంటి అవమానం జరిగితే, ఇక సామాన్య దళితులు, అణగారిన వర్గాల పరిస్థితి ఏమిటి?" అని మందుల సూర్యకిరణ్ ప్రశ్నించారు. ఇలాంటి ఘటనలు సమాజంలో అసమానతలను మరింత పెంచుతాయని, ప్రజాస్వామ్య విలువలను బలహీనపరుస్తాయని అన్నారు.బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో దళితులపై దాడులు, హత్యలు, అత్యాచారాలు పెరిగాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దళితులు, బలహీన వర్గాలకు రక్షణ కల్పించడంతో పాటు రాజ్యాంగ హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు.దేశంలో ప్రజాస్వామ్యం మరింత బలోపేతం కావాలన్నా, రాజ్యాంగ విలువలు పరిరక్షించబడాలన్నా కాంగ్రెస్ పార్టీ బలపడాల్సిన అవసరం ఉందని అన్నారు. రాహుల్ గాంధీ గారు దేశ ప్రధానమంత్రి కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపెల్లి మధుకర్ రెడ్డి, డీసీసీ జిల్లా కార్యదర్శి వేల్పుల రమేష్, జై భీమ్--జై బాపు--జై సంవిధాన్ మండల కోఆర్డినేటర్ జీడి వీరస్వామి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దాసరి సోమన్న, అర్వపల్లి సర్పంచ్ చిల్లంచెర్ల విద్యాసాగర్, తిమ్మాపురం మాజీ సర్పంచ్ పాలేల్లి సురేష్, సూవీజ డైరెక్టర్ తాటిపాముల జలంధర్, కోమటిపల్లి మాజీ సర్పంచ్ జాల నర్సయ్య, మంచాల రాము, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు మాదగాని విక్రం, కుదురుపాక ఉదయ్, జ్యోతుల మల్లయ్య, వీరయ్య, జానయ్య, అమీన్, సాయిని మనోహం పాల్గొన్నారు.



# మాస్టార్జీకి పద్మశ్రీ ఇవ్వాలి: జె.బి. రాజు



హైదరాబాద్, ఆగష్టు 18 (అన్వేషణేత్రం న్యూస్):

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతోపాటు సాహిత్యం, పోరాటాలను పాటల రూపంలో వినిపించిన రచయిత, గాయకుడు, విశ్వజన కళామండలి వ్యవస్థాపకుడు మాస్టార్జీకి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారం, రాష్ట్ర ప్రభుత్వం నగదు బహుమతితో కూడిన ప్రత్యేక అవార్డును అందించాలని విశ్వజన కళామండలి స్వర్ణోత్సవ కమిటీ చైర్మన్ జె.బి. రాజు కోరారు. విశ్వజన కళామండలి ఏర్పాటై 50 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా సెప్టెంబర్ 7న హైదరాబాద్ రవీంద్రభారతిలో స్వర్ణోత్సవాలు, మాస్టార్జీ జన్మదిన వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో స్వర్ణోత్సవ గోడపత్రికను ఆవిష్కరించారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరుకానున్నట్లు జె.బి. రాజు వెల్లడించారు. మాస్టార్జీ రచించిన అనేక పాటలు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాయని, బహుజన రాజ్య స్థాపన కోసం ఆయన కలం నుంచి వెలువడిన గేయాలు ప్రజలను చైతన్యపరిచాయని పేర్కొన్నారు. ఆయన రచనలు వివిధ దేశాల్లోనూ ప్రజాదరణ పొందాయని తెలిపారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ రాష్ట్ర అధ్యక్షుడు కె. విరహత్ అలీ మాట్లాడుతూ సమాజాన్ని చైతన్యపరిచే శక్తి పాటకు ఉందని, ప్రజల హక్కుల పరిరక్షణకు అది గొంతుకగా నిలుస్తుందని అన్నారు. మాస్టార్జీతో తనకు 35 ఏళ్ల అనుబంధం ఉందని గుర్తుచేశారు. మరో గద్దర్‌గా మాస్టార్జీ సేవలను ప్రభుత్వం గుర్తించాలని కోరారు. మాస్టార్జీ మాట్లాడుతూ 1972లో దళిత కళామండలిగా ప్రారంభమైన సంస్థ అనంతరం విశ్వజన కళామండలిగా రూపాంతరం చెందిందన్నారు. తాను రచించిన 'అందుకో దండాలు బాబా అంబేద్కరా' పాట విశ్వవ్యాప్తమైందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తనకు మరింత చేయూత అందించాలని కోరారు. కార్యక్రమంలో వీజీఆర్ నారగోని, నల్లా సూర్యప్రకాష్, సీఎల్ యాదగిరి, తలకొక్కుల రాజు, గొల్లపల్లి దయానంద్, దాసరి యాదగిరి, మేకల పోచయ్య, సత్యనారాయణ, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళా సంక్షేమానికి పెద్ద పీట....

రానున్న రోజులలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో అనేక మహిళా



సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తున్నట్లు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు తెలిపారు. స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని రెతు వేదికలో స్టేషన్ ఘనపూర్ మండలం మరియు మున్సిపాలిటీ పరిధిలోని లబ్ధిదారులకు కొత్త డిజిటల్ రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు కొత్త డిజిటల్ రేషన్ కార్డులను ఎమ్మెల్యే గారు పంపిణి చేశారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు మాట్లాడుతూ.... డిజిటల్ రేషన్ కార్డుల పంపిణి లాంటి మంచి కార్యక్రమంలో పాల్గొనే అవకాశం రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. దేశ ప్రజలకు ఆహార భద్రత కార్యక్రమంలో భాగంగా రేషన్ షాపుల ద్వారా కేంద్ర ప్రభుత్వం దొడ్డు బియ్యం పంపిణి చేసేదని కానీ ఆ దొడ్డు బియ్యం పురుగులు, నూకలు, ముక్క వాసనతో తినడానికి అనువుగా ఉండేవి కావని తెలిపారు. దింతో 90శాతం ప్రజలు దొడ్డు బియ్యం తినడానికి ఇష్టపడేవాళ్ళు కాదని దీనిని గమనించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పేద ప్రజలకు కడుపు నిండా అన్నం పెట్టాలనే ఆలోచనతో దేశంలోనే మొట్ట మొదటి సారిగా ఉచిత సన్న బియ్యం పంపిణి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని వెల్లడించారు. ఏడాదికి 13వేల 500 కోట్ల ఖర్చుతో కోటి 06లక్షల రేషన్ కార్డుల ద్వారా 3కోట్ల 10మందికి ఒక్కరికీ నెలకు 6కిలోల చొప్పున ఉచిత సన్న బియ్యం పంపిణి చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం మాత్రమే అన్ని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న ఉచిత సన్న బియ్యం పంపిణి కార్యక్రమాన్ని చూసి అనేక రాష్ట ప్రభత్వాలు కూడా సన్న బియ్యం పంపిణి చేయాలని ఆలోచిస్తున్నాయని అన్నారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# బహుజన చైతన్య జ్వాల



కాలచక్రంలో 17వ శతాబ్దపు చివరి కాలంలోకి ఒకసారి తొంగిచూస్తే ప్రాణాలకు తెగించి పోరాడే యోధులు కనిపిస్తారు. గాలిలో పక్షుల కిలకిలారావలు లేవు. కేవలం యుద్ధనగారాల మోతలు మాత్రమే వినిపిస్తున్న కాలంఅది. ఢిల్లీ పీఠంపై ఔరంగాజేబు క్రూరమైన పాలన సాగుతున్న రోజులవి. సామాన్యుడి కన్నీళ్ళకు విలువ లేని సమయం అది. సరిగ్గా అప్పుడే తెలంగాణ గడ్డపై ఒక సామాన్య గౌడబిడ్డ ఆ మొఘల్ సామ్రాజ్యపు పునాదులను కదిలించాడు. ఆయనే తెలంగాణ గడ్డ గర్వించదగ్గ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. 350 ఏళ్ల క్రితమే పాపన్న బహుజన జాతులను ఏకం చేసి తెలంగాణలో రాజ్యాధికారాన్ని హస్తగతం చేసుకొని అగ్రవర్ణ జమీందారుల, గడీల దొరలను గడగడ లాడించి 21 కోటలు అక్రమించాడు. ఖీల షాపూర్ నుండి మొదలు పెట్టి తాటికొండ, వేములకొండ భువనగిరి, కొలనుపాక, జాఫర్‌ఘఢ్ చేర్యాల్, భైరన్‌పల్లి సర్వాయిపేట, వరంగల్, హుస్నాబాద్, హుజురాబాద్, కరీంనగర్, జనగామ, నల్గొండ ప్రాంతాలలో తన రాజ్యాన్ని విస్తరించి పరిపాల సాగించిన గొప్ప బహుజన చక్రవర్తి. 1650 ఆగస్టు 18న ధర్మన్న సర్వాయమ్మకు జన్మించాడు. గౌడ కులంలో పుట్టిన పాపన్న తన కులవృతి అయిన తాళ్లు ఎక్కుతు, కల్లు అమ్ముతు, కల్లు మండవలో తన స్నేహితులైన చాకలి సర్వన్న, మంగలి మాసన్న, కుమ్మరి గోవిందు, దూదేకుల మీర్ సాహెబ్ కొత్వాల్‌కు కల్లు పోస్తు అందరితో కలివిడిగా ఉండేవాడు. గోల్కొండ నవాబు తురుష్క సైనికులు గ్రామాలల్లో శిస్తువసూలు చేసుకొని గుర్రాలపై అటుగా వెళుతు పాపన్నను కల్లుపోయమని అడుగగా తురుష్క సైనికులకు తాటి చెట్టు ఎక్కి కల్లు పోస్తాడు. కల్లు తాగిన సైనికులు డబ్బులు ఇవ్వకుండా పోతుంటే పాపన్న స్నేహితులు కల్లు తాగిన పైకం కట్టాలని అడుగుతే తురుష్క సైనికులు మేము రాజుగారి సైనికులం మమ్మలనే అడుగుతారా అని పాపన్న స్నేహితులపై చేయి చేసుకుంటారు. అది సహించలేని పాపన్న కోపంతో ఉగ్రరూపుడై వారితో యుద్ధం చేసి కల్లు గీసే కత్తితో కొందరిని చంపుతాడు. కొందరు చావుభయంతో పారిపోయి గోల్కొండ నవాబుతో జరిగిన సంఘటన చెబుతారు. అలా పాపన్న రాజ్యాధికారం వైపు అడుగులు పడుతాయి. అప్పుడే తన మనసులో మెదిలిన మాట తాల్లేక్కుతే ఏమొస్తది, కల్లు అమ్ముతే ఏమొస్తది, కొడితే గోల్కొండను కొట్టాలే రాజుగా రాజ్య పరిపాలన చేయాలే, నా బహుజన జాతులకు న్యాయం చేయాలే అనే ఆలోచనతో వివిధ కులాలకు సంబంధించిన తన స్నేహితులు 12 మందితో సైన్యాన్ని తయారు చేసుకొని వారికి యుద్ధ విద్యలు నేర్పి వారిని కూడా నాయకులుగా తయారు చేసి తన తల్లి దగ్గరున్న బంగారు నగలు అమ్మి ఆయుధాలు సమకూర్చుకొని ఇప్పుడున్న కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని సర్వాయి పేట దగ్గర నాలుగు వేల ఎకరాల కొమ్ముగుట్టను స్థావరంగా చేసుకొని మూడు వేల మంది సైన్యాన్ని తయారు చేసి వారందరికీ గెరిల్లా శిక్షణ ఇచ్చి యుద్ధ వీరులుగా తయారు చేశాడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఒక వ్యక్తి కాదు కొన్ని శతాబ్దాల అణిచివేతపై పుట్టిన ఒక విప్లవం. రాజ్యం అంటే భూభాగం కాదు అట్టడుగు వర్గాల ఆత్మగౌరవం అనే విభిన్న ఆలోచన శైలి పాపన్న వ్యక్తిత్వానికి నిదర్శనం. అది తట్టుకోలేని జమీందారులు, గడీల దొరలు పాపన్నను బందిపోటు దొంగగా చిత్రీకరించారు. పాపన్న కేవలం కత్తి పట్టి యుద్ధం చేసే వీరుడు మాత్రమే కాదు శత్రువు ఎత్తుగడలను పసిగట్టే గొప్ప ఆలోచనపరుడు. పాపన్న తన సైన్యాన్ని క్రమక్రమంగా పన్నెండు వేలకు పెంచి గడీలు అక్రమించికుంటూ 21కోట గడీలు ఆక్రమించుకొని 20 సంవత్సరాలు పరిపాలించి ఏకంగా గోల్కొండపై దండయాత్ర చేసి 7 నెలలు పరిపాలించాడు. 1707లో ఔరంగజేబ్ మరణించిన తర్వాత గోల్కొండలో సింహాసనాన్ని సర్వాయి పాపన్న గౌడ్ అధిష్టించాడు. కొత్త రాజు అయిన తర్వాత దక్కన్ పాలకుడు కంబక్ష్ ఖాన్ బలహీన పాలనను చూసిన పాపన్న 1708 ఏప్రిల్ ఒకటిన వరంగల్ కోటపై దాడి చేశాడు. అయితే ఈ దాడిలో పాపన్న గౌడ్ పట్టుబడ్డాడు. శత్రువుల చేతిలో చావడం ఇష్టం లేని పాపన్న గౌడ్ తన బాకుతో గుండెల్లో పొడుచుకుని చనిపోయాడు. ఆ తర్వాత పాపన్న గౌడ్ తలని గోల్కొండ ముఖద్వారానికి వేలాడ దీశారు. ఇంతటి గొప్ప వీర యోధుడి చరిత్రను ఈ ప్రాంతపు అగ్రవర్ణాలు, వారి అధిపత్య తొత్తులు పాతరేసి కనుమరుగు చేశారు. కానీ ప్రపంచ ప్రసిద్ధిగాంచిన లండన్‌లోఉన్న కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ పాపన్న మహారాజ్ చరిత్రపై అధ్యయనం చేయించి పుస్తకాలను ముద్రించింది. పాపన్న గౌడ్ ముఖచిత్రంతో కేంబ్రిడ్జి యూనివర్సిటీ ది న్యూ కేంబ్రిడ్జ్ హిస్టరీ ఆఫ్ ఇండియా, ది సోషల్ హిస్టరీ ఆఫ్ ది డెక్కన్ అని రెండు పుస్తకాలను ముద్రించింది. బ్రిటిష్ ప్రభుత్వం లండన్ లోని విక్టోరియా అండ్ ఆల్బర్ట్ మ్యూజియంలో పాపన్న గౌడ్ మహారాజ్ శాశ్వత శిలా విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఎంతో గర్వకారణం. యుద్ధం అంటే రెండు సిద్ధాంతాల మధ్య పోరాటం ఒకవైపు అంతులేని అధికారం కలిగిన సామ్రాజ్యం, మరోవైపు ఆత్మగౌరవం కోసం ప్రాణాలను అర్పించే సామాన్య గౌడ బిడ్డ ధైర్యమే సర్వాయి పాపన్న గౌడ్ జీవితం. కూలిపోతున్న పాపన్న గౌడ్ కోటలు సంరక్షించి భావితరాలకు అందించాలి. చదువు, విజ్ఞానం, సాంకేతికలేని ఆ రోజుల్లోనే ఒక సామాన్య గౌడ కుటుంబంలో పుట్టిన పాపన్న ఒక గొప్ప ఆలోచనతో బహుజన జాతుల, బలహీన వర్గాల ప్రజాల సంక్షేమం కోసం రాజ్యాధికార బావుటా ఎగరవేసాడు. పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తిగా తీసుకుని వినూత్న పంథాతో గౌడ కులస్థులు రాజకీయ, సామాజిక, ఆర్థిక అంశాలలో విలక్షణమైన కార్యాచరణతో సమష్టి నాయకత్వంతో అందరూ సంఘటితంగా మారి ఒక శక్తిగా, అందరినీ ఆదరించే యుక్తిగా ఎదగడమే పాపన్న గౌడ్‌కు అందించే ఘన నివాళి.

## బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర లాభాలు 23 శాతం వృద్ధి

**ముంబయి :**

ప్రభుత్వ రంగంలోని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (బిఒఎం) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన రెండో త్రైమాసికం (క్యూ2)లో 23 శాతం




వృద్ధితో రూ.1,633 కోట్ల నికర లాభాలు ప్రకటించింది. మొండి బాకీలు తగ్గడంతో పాటుగా నికర వడ్డీ ఆదాయం పెరగడంతో మెరుగైన ఫలితాలను నమోదు చేయగలిగింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.1,327 కోట్ల లాభాలు ప్రకటించింది. ఇదే సమయంలో రూ.6,017 కోట్లుగా ఉన్న వడ్డీ ఆదాయం.. గడిచిన క్యూలో రూ.7,128 కోట్లకు పెరిగింది. 2025 సెప్టెంబర్ ముగింపు నాటికి బిఒఎం స్థూల నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఎ) 1.72 శాతానికి పరిమితమయ్యాయి. గతేడాది ఇదే సమయం నాటికి 1.84 శాతం జిఎన్‌పిఎ నమోదయ్యింది. నికర నిరర్థక ఆస్తులు 0.2 శాతం నుంచి 0.18 శాతానికి తగ్గాయి.

## రెండో రోజూ మార్కెట్లకు నష్టాలు

**ముంబయి :**

చైనా, అమెరికా మధ్య నెలకొన్న నూతన వాణిజ్య ఆందోళనలు, టారిఫ్‌ల పెంపు భయాలు మార్కెట్లను ఒత్తిడికి గురి చేస్తోన్నాయి. భారత ఆర్థిక వ్యవస్థలోనూ ఎలాంటి సానుకూల అంశాలు కానరాకపోవడంతో ఇన్వెస్టర్లు అమ్మకాలకు మొగ్గు చూపడంతో వరుసగా రెండో రోజూ సూచీలు నష్టాలను చవి చూశాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ 297 పాయింట్లు లేదా 0.36 శాతం పతనమై 82,030కు పడిపోయింది. అదే బాటలో ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 81.85 పాయింట్లు లేదా 0.32 శాతం నష్టంతో 25,145 వద్ద ముగిసింది. బిఎస్‌ఇలో బజాజ్ ఫినాన్స్, ట్రెంట్, టాటా స్టీల్, బిఇఎల్ సూచీలు అధిక నష్టాలను చవి చూడగా.. టెక్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంక్, పవర్ గ్రిడ్, హెచ్‌యుఎల్ సూచీలు లాభాలను ఆర్జించిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. మిడ్‌క్యాప్ సూచీ 0.75 శాతం, స్మాల్ క్యాప్ 0.89 శాతం చొప్పున నష్టపోయాయి.

# రెండు అమెరికా కంపెనీలకు భారత సంతతి సిఇఒల నియామకం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బి వీసా నియమాలను కఠినతరం చేస్తున్న నేపథ్యంలో అక్కడి కంపెనీలు మాత్రం సిఇఒ స్థానాలకు భారతీయుల వైపే మొగ్గుచూపుతున్నాయి. తాజాగా అమెరికాలోని రెండు పెద్ద కంపెనీలు భారత సంతతికి చెందిన సిఇఒ (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)లను నియమించాయి. దీనిలో మొదటి కంపెనీ అమెరికా టెలికాం దిగ్గజం టిమొబైల్, ఈ కంపెనీకి నవంబర్ 1 నుండి 55 ఏళ్ళ శ్రీనివాస్ శ్రీని గోపాలన్ సిఇఒగా బాధ్యతలు చేపట్టనున్నారు. రెండో కంపెనీ చికాగో %ళొరి% ముంబై: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బి వీసా నియమాలను కఠినతరం చేస్తున్న నేపథ్యంలో అక్కడి కంపెనీలు మాత్రం సిఇఒ స్థానాలకు భారతీయుల వైపే మొగ్గుచూపుతున్నాయి. తాజాగా





అమెరికాలోని రెండు పెద్ద కంపెనీలు భారత సంతతికి చెందిన సిఇఒ (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)లను నియమించాయి. దీనిలో మొదటి కంపెనీ అమెరికా టెలికాం దిగ్గజం టిమొబైల్, ఈ కంపెనీకి నవంబర్ 1 నుండి 55 ఏళ్ళ శ్రీనివాస్ శ్రీని గోపాలన్ సిఇఒగా బాధ్యతలు చేపట్టనున్నారు.

రెండో కంపెనీ చికాగో కేంద్రంగా ఉన్న బేవరేజ్ దిగ్గజం మోల్సన్ కూర్స్, దీనికి రాహుల్ గోయల్ (49) అక్టోబర్ 1 నుండి కొత్త సిఇఒగా బాధ్యతలు స్వీకరించనున్నారు. – 'మిత్ర మండలి' అందరినీ నవ్విస్తుంది మరిన్ని కనుగొనండి సాంకేతిక గాడ్జెట్లు ప్రభుత్వ ఉద్యోగాలకు కోచింగ్ ఈ–పేపర్ చందా ఈ–పేపరు చందా తెలంగాణ వార్తలు వీడియో వార్తలు సేవ ఆంధ్రప్రదేశ్ వార్తలు ఆధ్యాత్మిక పుస్తకాలు ఆన్‌లైన్ వార్తల వీడియోలు స్థానిక టూర్ ప్యాకేజీలు టిమొబైల్ సిఇఒగా శ్రీనివాస్ ఐఐఎం అహ్మదాబాద్ ఆలుమ్నస్ గోపాలన్, ప్రస్తుతం టిమొబైల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా పని చేస్తున్నారు. 2020 నుండి కంపెనీని నడిపించిన మైక్ సీవర్ట్, కొత్తగా రూపొందించిన వైస్ ఛైర్మన్ స్థానంలోకి మారుతున్నారు. టిమొబైల్ తదుపరి సిఇఒగా బాధ్యతలు చేపట్టడం గౌరవంగా భావిస్తున్నానని గోపాలన్ లింక్డ్ఇన్‌లో ప్రకటించారు. వినియోగదారులకు కొత్త రీతిలో సేవలందించడానికి సాహసోపేత మార్పులు చేయడం తనకెంతో ఇష్టమైందని అన్నారు. గోపాలన్ వృత్తి జీవితంలో అనేక దేశాలు, రంగాలలో పనిచేసిన అనుభవం ఉంది. హిందుస్తాన్ యూనిలివర్‌లో మేనేజ్‌మెంట్ ట్రైనీగా ప్రారంభించి, భారతి ఎయిర్‌టెల్, వోడాఫోన్, కాపిటల్ వన్, డాయ్చ్ టెలికాం వంటి కంపెనీల్లో సీనియర్ పాత్రలు నిర్వహించారు. జర్మనీలో మొబైల్ మార్కెట్ షేర్ రికార్డు సాధించి, ఫైబర్ నెట్‌వర్క్‌ను కోట్ల హోమ్‌లకు విస్తరించారు. టిమొబైల్‌లో 5జి, ఎఐ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కార్యక్రమాలను నడిపించారు. ఈ సందర్భంగా సీవర్ట్ మాట్లాడుతూ.. గోపాలన్‌ను అత్యంత నై పుణ్యవంతుడు, అద్భుత అవగాహనతో ఉన్న వ్యక్తి అని పేర్కొన్నారు. %శాశ్రీంశీ =ఘుం% – 'మిత్ర మండలి' అందరినీ నవ్విస్తుంది మోల్సన్ కూర్స్ సిఇఒగా రాహుల్ అమెరికాలో బేవరేజ్ దిగ్గజం మోల్సన్ కూర్స్ రాహుల్ గోయల్‌ను అక్టోబర్ 1 నుండి నూతన అధ్యక్షుడు, సిఇఒగా నియమించింది. 49 ఏళ్ళ గోయల్, గేవిన్ హాటర్స్‌లే స్థానంలో బాధ్యతలు చేపడుతున్నారు. భారతీయుడైన గోయల్ మైసూర్‌లో ఇంజనీరింగ్ చదివి, డెన్వర్‌లో బిజినెస్ స్టడీస్ కోసం అమెరికాకు వెళ్లారు. గోయల్‌కు అమెరికా, బ్రిటన్, భారత్‌లో కూర్స్, మోల్సన్ బ్రాండ్లలో అనుభవం ఉంది. మోల్సన్ కూర్స్ బోర్డు ఛైర్మన్ డేవిడ్ కూర్స్ మాట్లాడుతూ, సిఇఒ వారసత్వ ప్రక్రియ తర్వాత రాహుల్ సరైన అనుభవం, విజన్ సంస్థ తదుపరి వృద్ధికి దోహదం చేస్తుందని స్పష్టమైందని అన్నారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

బిజినెస్..

## రూపాయి చారిత్రాత్మక పతనం

### డాలర్‌తో పోల్చితే 88.80కు క్షీణత

**ముంబయి :**

అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ ఆల్‌టైం కనిష్ట స్థాయికి పడిపోయింది. రూపాయి చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో ఇంట్రాడేలో 88.81కు పతనమయ్యింది. భారత్‌పై అమెరికా వేసిన భారీ టారిఫ్‌లతో దేశీయ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం నెలకొనడంతో రూపాయిపై ఒత్తిడి నెలకొందని నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు డాలర్ల కొనుగోళ్లకు దిగుమతిదారులు మొగ్గు చూపడం, రూపాయి పతనాన్ని కట్టడి చేయడంలో మోడీ సర్కార్ విఫలం కావడం, స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి, ఎఫ్ఐఐలు తరలిపోవడం తదితర పరిణామాలు దేశీయ కరెన్సీని రికార్డ్ కనిష్టానికి నెట్టాయి. ఈ నేపథ్యంలోనే మంగళవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ మరో 12 పైసలు పతనమై 88.80కి దిగజారింది. ఫారెక్స్ మార్కెట్‌లో ఉదయం 88.73 వద్ద ప్రారంభమైన రూపాయి విలువ ఓ దశలో 88.81 అత్యల్ప స్థాయికి పడిపోయింది. ఇంతక్రితం సెప్టెంబర్ 30న 88.80 కనిష్ట స్థాయిని తాకింది. ఆ తర్వాత ఈ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి. రూపాయి విలువ పతనం అంతర్జాతీయ మార్కెట్‌లో దిగుమతులను భారం చేయనున్నాయి. మరోవైపు విదేశీ చెల్లింపుల భారం పెరిగిపోనుంది.



# అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం,

**అనుమతులకు విరుద్ధంగా నిర్మిస్తే డిస్మెంటల్ చేస్తాం:**

**మున్సిపల్ కమిషనర్ సి.హెచ్. హన్మంత్ రెడ్డి**





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు :18 ( అన్వేషనేత్రం):**

సూర్యాపేట పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా, అనుమతులు లేకుండా చేపట్టే భవన నిర్మాణాలపై మున్సిపల్ అధికారులు ఉక్కుపాదం మోపారు. భవన నిర్మాణ అనుమతులకు విరుద్ధంగా అదనపు అంతస్తులు నిర్మించడంతో పాటు, రహదారులను ఆక్రమించి నిర్మించిన ర్యాంపులు, మెట్లను మున్సిపల్ అధికారులు తొలగించారు.నిబంధనలు ఉల్లంఘిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని మున్సిపల్ కమిషనర్ సి.హెచ్. హన్మంత రెడ్డి స్పష్టం చేశారు. పట్టణంలోని 19వ వార్డు మూసీ కాలువ ప్రక్కన న్యూ మార్కెట్ రోడ్డు ప్రాంతంలో రామినేని రాజేందర్ రెడ్డి తండ్రి కృష్ణారెడ్డి పేరుతో ఎస్౦3 నిర్మాణానికి అనుమతి తీసుకుని అదనంగా ఎస్౦4 (ఒక ఫ్లోర్) నిర్మాణం చేపట్టడంతో ఆ అదనపు అంతస్తును మున్సిపల్ అధికారులు డిస్మెంటల్ చేశారు. అదేవిధంగా 31వ వార్డులోని సి.ఎం.ఆర్. షాపింగ్ కాంప్లెక్స్ సమీపంలో జీ. శంకర్ రోడ్డును ఆక్రమించి నిర్మించిన ర్యాంపును తొలగించారు.33వ వార్డు 60 అడుగుల రోడ్డులో గూడూరి రవి రోడ్డును ఆక్రమించి నిర్మించిన మెట్లను సైతం మున్సిపల్ సిబ్బంది తొలగించారు. రహదారులపై ఆక్రమణలకు తావులేకుండా చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ సి.హెచ్. హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, మున్సిపల్ పరిధిలో భవన నిర్మాణ అనుమతులకు విరుద్ధంగా లేదా ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ముఖ్యంగా అనుమతికి మించి అదనపు అంతస్తులు నిర్మించడం, రోడ్లను ఆక్రమించి ర్యాంపులు, మెట్లు ఏర్పాటు చేయడం వంటి చర్యలను సహించబోమన్నారు. రోడ్లపై ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగించే విధంగా ఆక్రమణలు చేపడితే వాటిని తొలగించడంతో పాటు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి వి. సోమయ్య, బిల్డింగ్ ఇన్స్పెక్టర్లు బేతం అఖిల్ రెడ్డి, బంగారు శివాజీ, పోలీస్ సిబ్బంది, చైన్‌మెన్లు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ సరఫరాపై ఉక్కుపాదం

**విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు విస్తృతం చేయాలి**

**ప్రత్యేక నిఘా, తరచూ తనిఖీలు చేపట్టాలని అధికారులకు ఆదేశం**

**అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్**

**నల్గొండ, ఆగస్టు 18 ( అన్వేషనేత్రం ప్రతినిధి):**

జిల్లాలో మాదకద్రవ్యాల సరఫరా, వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ఆదేశించారు. నషా ముక్త్ భారత్ అభియాన్, డ్రగ్ ఫ్రీ ఇండియా కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగంపై నిరంతరం నిఘా ఉంచడంతోపాటు విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. విద్యాసంస్థల్లో విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సదస్సులు నిర్వహించాలని తెలిపారు. ప్రతి పాఠశాలలో మాదకద్రవ్యాల వ్యతిరేక కమిటీని ఏర్పాటు చేయాలని, విద్యాలయాల పరిసరాల్లో పాన్ దుకాణాలు లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా ఉన్నత పాఠశాల విద్యార్థుల్లో మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ వసతి గృహాల్లో వార్డెన్లు ప్రత్యేక బాధ్యత తీసుకుని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, వారి ప్రవర్తనను ఎప్పటికప్పుడు పరిశీలించాలని చెప్పారు. మాదకద్రవ్యాల సరఫరా అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. మున్సిపల్ అధికారులు కిరాణా దుకాణాలు, పాన్ దుకాణాల్లో తనిఖీలు చేపట్టాలని, ఔషధ నియంత్రణ అధికారులు మందుల దుకాణాలను తనిఖీ చేయాలని ఆదేశించారు. బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం జరగకుండా చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం జరిమానాలు విధించాలని తెలిపారు.

**29 కేసులు నమోదు**

అదనపు ఎస్పీ రమేష్ మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్య రహిత వాతావరణం కల్పించేందుకు పోలీసు బృందాలతో నిరంతర తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 29 కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. జాతీయ రహదారులపై మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టి పలువురిని పట్టుకున్నట్లు చెప్పారు. ప్రత్యేక దళాలను ఏర్పాటు చేసి తనిఖీలు



ముమ్మరం చేశామని, పాఠశాలలు, కళాశాలల పరిసరాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వివరించారు. మాదకద్రవ్యాల సరఫరా, వినియోగానికి సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే పోలీసులకు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించే వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు. అనంతరం మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుబడి ఉంటామని అధికారులు ప్రతిజ్ఞ చేశారు. సమావేశంలో కలెక్టరేట్ ఏఓ మోతిలాల్‌తో పాటు రెవెన్యూ, పోలీసు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# పాపన్న పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం: మేయర్ బుర్రి చైతన్య

**నల్గొండ, ఆగస్టు 18 ( అన్వేషనేత్రం ప్రతినిధి ):**

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చూపిన ధైర్యసాహసాలు, త్యాగాలు, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 11వ డివిజన్ కతల్గూడలో డివిజన్ కార్పొరేటర్ పాలకూరి సుమలత సంతోష్ గౌడ్






ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, పాపన్న గౌడ్ అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు. సామాన్య ప్రజలపై జరుగుతున్న దోపిడీ, అణచివేతకు వ్యతిరేకంగా ఆయన తిరుగుబాటు చేసి ప్రజల పక్షాన నిలిచారని తెలిపారు. అధికారం, సంపద కంటే ప్రజల సంక్షేమానికే ప్రాధాన్యం ఇచ్చిన పాపన్న గౌడ్ తన జీవితంలో ఎన్నో త్యాగాలు చేశారని పేర్కొన్నారు. ప్రజల హక్కుల కోసం సాగించిన ఆయన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని బుర్రి చైతన్య అన్నారు. ప్రతికూల పరిస్థితుల్లోనూ వెనుకడుగు వేయకుండా ధైర్యంగా పోరాడిన పాపన్న గౌడ్ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. సమాజంలో సమానత్వం, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం నెలకొల్పేందుకు ఆయన ఆశయాల బాటలో నడవాల్సిన అవసరం ఉందన్నారు. పాపన్న గౌడ్ కేవలం ఒక వర్గానికే పరిమితమైన నాయకుడు కాదని, ప్రజల కోసం పోరాడిన ప్రజా యోధుడని మేయర్ పేర్కొన్నారు. ఆయన చరిత్రను భావితరాలకు అందించడంతోపాటు యువతలో పోరాట స్ఫూర్తి, సామాజిక బాధ్యత పెంపొందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, డిప్యూటీ మేయర్ అష్రఫ్ అలీ, అబ్బగోని రమేష్ గౌడ్, గోపగోని రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గౌడ సంఘం ప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# నల్గొండను సమస్యలు లేని పట్టణంగా తీర్చిదిద్దుతాం.. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ, ఆగస్టు 18:( అన్వేషనేత్రం ప్రతినిధి ):**

పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యమని మంత్రి తెలిపారు. నల్గొండను సమస్యలు లేని పట్టణంగా, సూపర్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. పట్టణంలో సీసీ రోడ్లు, మురుగునీటి కాలువలు, రహదారులు, వంతెనలు, డివైడర్లు, మధ్యదారుల్లో విద్యుద్దీపాల ఏర్పాటుతో సమగ్ర అభివృద్ధి చేపడుతున్నట్లు వివరించారు. పానుగల్ నుంచి భాస్కర్ థియేటర్ వరకు రూ.14.45 కోట్లతో చేపట్టిన రహదారి నిర్మాణం వల్ల పేదలకు ఇబ్బందులు కలగకుండా ఇన్నాళ్లు వేచి చూశామని తెలిపారు. జాతీయ రహదారి అధికారులు రాత్రింబవళ్లు పనిచేసి ఈ మార్గం అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.



**పర్యాటక అభివృద్ధికి పెద్దపీట**

లతీఫ్‌సాబ్‌గుట్ట, శివాలయం గుట్టలకు రహదారుల నిర్మాణం కోసం రూ.150 కోట్లతో పనులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రోప్‌వేలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. నల్గొండ ఛాయా సోమేశ్వర ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు రూ.150 కోట్లతో ఉద్యానవనం నిర్మాణానికి ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు. చర్లపల్లి చెరువు అభివృద్ధికి రూ.20 కోట్లతో పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు.

**24 గంటల తాగునీటికి చర్యలు**

పట్టణంలో రూ.125 కోట్ల వ్యయంతో 12 తాగునీటి ట్యాంకులను నిర్మిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ఇప్పటికే ఒక ట్యాంకు పూర్తయిందని, మిగిలిన వాటిని డిసెంబరు నాటికి అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. దీంతో పట్టణ



ప్రజలకు 24 గంటలపాటు తాగునీరు అందించే అవకాశం ఉంటుందన్నారు. ఇటీవల ముఖ్యమంత్రితో చర్చించి తాగునీటి అవసరాల కోసం రూ.300 కోట్లు తీసుకొచ్చినట్లు తెలిపారు.

**ఇళ్లతోపాటు మహిళల అభివృద్ధి**

నల్గొండ పట్టణానికి 700 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని, అవసరమైతే మరిన్ని ఇళ్లు అందిస్తామని మంత్రి తెలిపారు. ఇటీవల గొల్లగూడ వద్ద లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇళ్లను అందజేసినట్లు చెప్పారు. భర్తలను కోల్పోయిన మహిళలు, ఒంటరి మహిళలకు ప్రాధాన్యం ఇచ్చామని పేర్కొన్నారు. శ్రీనివాస్‌నగర్ కాలనీ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు కూడా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహిళల ఆధ్వర్యంలో గోదాముల ఏర్పాటు, పెట్రోలు బంకుల ప్రారంభానికి సహకరించినట్లు చెప్పారు. రూ.2 కోట్లతో వాణిజ్య సముదాయం నిర్మిస్తున్నామని వెల్లడించారు.

**విద్య, వైద్య రంగాలపైనా దృష్టి**

నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిని ప్రతీక్ ఫౌండేషన్ సహకారంతో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఎన్‌జీ కళాశాల భవన సముదాయం అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని, ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా దాన్ని ఆదర్శ కళాశాలగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. పట్టణంలోని ఉద్యానవనాలను కూడా అభివృద్ధి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య, శ్రీనివాస్‌రెడ్డి, ఉపమేయర్ అమీర్ అలీ, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, కార్పొరేటర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు: 18 ( అన్వేషనేత్రం):**

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ధర్నా నిర్వహించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ఆదేశాలతో రవందలాది మంది కార్యకర్తలు తరలివచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్‌రెడ్డి పాలనకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ



కార్యక్రమంలో పార్టీ నాయకులు వై వెంకటేశ్వర్లు, పెరుమాళ్ళ అన్నపూర్ణ, నిమ్మల శ్రీనివాస్ గౌడ్, జీడి భిక్షం, కౌన్సిలర్ లు ఆంగిరేకుల నాగార్జున, తహేర్ మునీర్, సవరాల సత్యనారాయణ, బూర బాల సైదులు, ఆకుల లవకుశ, పుట్ట కిషోర్, తహేర్ పాషా, బత్తుల రమేష్,బత్తుల జాని, రేణుబాబు, కొండపల్లి సాగర్ రెడ్డి, గండూరి కృపాకర్, రియాజుద్దిన్, కరుణశ్రీ, సల్మా మస్తాన్, డిల్లి పావని, తదితరులు పాల్గొన్నారు.



అన్వేషనేత్రం
తెలుగు దినపత్రిక

# రూ.210 కోట్ల మిషన్ భగీరథ పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా శామీర్‌పేట మండలం ఘన్‌పూర్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో జరుగుతున్న రూ.210 కోట్ల మిషన్ భగీరథ ప్రాజెక్టు పనులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు, భువనగిరి ఎమ్మెల్యే శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ముందుగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఘన్‌పూర్ ట్యాపింగ్ ప్రాంతంలో జరుగుతున్న మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులను పరిశీలించి, పనుల పురోగతిపై అధికారులు, ఇంజనీర్లు, కాంట్రాక్టర్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు.పనులను మరింత వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, ప్రజలకు త్వరితగతిన తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్‌కు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య గారు సూచించారు. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య గారు మాట్లాడుతూ, ఆలేరు, భువనగిరి, మేడ్చల్ నియోజకవర్గాల పరిధిలోని 574 గ్రామాలకు తాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం రూ.210 కోట్ల నిధులను మంజూరు చేసిందన్నారు.యాదగిరిగుట్టలో ఈ పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించామని, ప్రస్తుతం పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు.పైప్‌లైన్ పనుల్లో కొంత భాగం అటవీ ప్రాంతంలో ఉన్నందున అటవీ శాఖ నుంచి అవసరమైన అనుమతులను ఫేజ్--1, ఫేజ్--2లో పొందుతూ పనులను ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. మిగిలిన గ్యాప్ పనులను కూడా త్వరగా పూర్తి చేసి ప్రజలకు తాగునీరు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.అక్టోబర్ 2026 నాటికి గ్యాప్ పనులను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఘన్‌పూర్ ట్యాపింగ్ వద్ద ఎవీఔాదీ నుంచి రోజుకు 80 మీణ నీటి సరఫరాను అనుసంధానం చేయడంతో పాటు, సుమారు 100 మీణ శుద్ధి చేసిన నీటిని అదనంగా సరఫరా చేసేలా చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు.

**గత పాలనలో తాగునీటి ప్రాజెక్టులపై నిర్లక్ష్యం**

ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఇంటికీ సురక్షితమైన మంచినీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని బీర్ల అయిలయ్య గారు అన్నారు. గత పదేళ్ల పాలనలో తెలంగాణలో సాగునీరు, తాగునీటి ప్రాజెక్టుల పేరుతో ప్రజాధనాన్ని భారీగా దుర్వినియోగం చేశారని ఆయన విమర్శించారు. కమీషన్లకు కక్కుర్తిపడి ప్రాజెక్టుల పేరుతో, మిషన్ భగీరథ పేరుతో కోట్లాది రూపాయలు దండుకున్నారని ఆరోపించారు.అప్పటి పాలకులు ప్రజలకు శాశ్వతంగా ఉపయోగపడేలా పనులను పూర్తి చేయడంపై దృష్టి పెట్టలేదని, భారీగా నిధులు ఖర్చు చేసినప్పటికీ అనేక ప్రాంతాల్లో ప్రజలకు పూర్తిస్థాయిలో తాగునీరు అందని పరిస్థితి నెలకొందన్నారు.ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని బీర్ల అయిలయ్య గారు తెలిపారు. ముఖ్యంగా తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు మిషన్ భగీరథ పనులను వేగవంతం చేస్తున్నామని చెప్పారు..మంత్రివర్యులు శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, మంత్రి శ్రీమతి సీతక్క గారు, మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు, ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క గారి సహకారంతో నిధులు మంజూరు చేయించుకుని, అటవీ ప్రాంతాల్లో అవసరమైన అనుమతులు సాధిస్తూ పెండింగ్‌లో ఉన్న మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు..అటవీ ప్రాంతాల్లో అనుమతుల సమస్యల కారణంగా నిలిచిపోయిన పనులకు సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ అనుమతులు పొందుతున్నామని చెప్పారు. పైప్‌లైన్ పనులు పూర్తయిన వెంటనే ఆయా గ్రామాలు, ఆవాసాలు, ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీటిని అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ప్రజలకు తాగునీరు అందించడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తూ ఎలాంటి రాజకీయ వివక్షకు తావులేకుండా అవసరమైన ప్రాంతాల్లో మిషన్ భగీరథ పనులను పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలకు భిన్నంగా ప్రజా ప్రభుత్వంలో ప్రతి రూపాయి ప్రజల సంక్షేమానికే వినియోగించేలా పారదర్శక పాలన సాగిస్తున్నామని తెలిపారు. సాగునీరు, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.తెలంగాణలో ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని, ఈ ప్రాజెక్టు పూర్తయితే మూడు నియోజకవర్గాల పరిధిలోని వందలాది గ్రామాల ప్రజలకు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని బీర్ల అయిలయ్య గారు అన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఇంజనీర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







నకిరేకల్ నియోజకవర్గం :-

నార్కెట్‌పల్లి మండలం శాపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సిద్దగోని స్వామి కుమార్తె జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన.,
ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు





**నకిరేకల్ నియోజకవర్గం :-**

కట్టంగూర్ మండలం పరడ గ్రామ సర్పంచ్ కొలిపాక సురేందర్ గారి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన.,ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు..



**నకిరేకల్ నియోజకవర్గం :-**

కట్టంగూర్ మండలం ముత్యాలమ్మగూడెం గ్రామానికి చెందిన నిమ్మగోటి మల్లయ్య గారు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి.,కట్టంగూర్ మండలం దుగినెల్లి గ్రామానికి చెందిన వనం శివ గారు మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన.,ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు..

**నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల:**

చిట్యాల మండల కేంద్రంలోని వీుణా కార్యాలయంలో గ్రామ పంచాయతీల అభివృద్ధి మరియు సామర్థ్య వృద్ధి కార్యక్రమాల అమలుపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు పాల్గొన్నారు.సమీక్షలో చర్చించిన ప్రధాన అంశాలు!!గ్రామ పంచాయతీల పనుల పురోగతి,మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, రోడ్లు, తాగునీరు తదితర వసతుల కల్పన,ప్రజా సేవలు, ప్రజలకు అందుతున్న సేవల నాణ్యత పై చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు అధికారులకు పలు సూచనలు చేశారు, ప్రజలకు మెరుగైన సేవలు అందేలా సమన్వయంతో పనిచేయాలని అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా పూర్తి చేసి గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.






**నార్కెట్‌పల్లి:**

నార్కెట్‌పల్లి పట్టణంలో ఆశోక్ స్వామి గారి ఆధ్వర్యంలో జరిగిన శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు పాల్గొన్నారుఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫోటో జర్నలిజంలో శ్రీనివాస్ గౌడ్‌కు రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు

**నల్లగొండ టౌన్: ఆగష్టు 18 (అన్వేషనేత్రం ప్రతినిధి):**

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రెస్ క్లబ్ హైదరాబాద్ అసోసియేషన్ నిర్వహించిన రాష్ట్రస్థాయి ఛాయాచిత్ర పోటీల్లో 'ది హాన్స్ ఇండియా' ఫోటో జర్నలిస్ట్ ముచ్చర్ల శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక బహుమతికి ఎంపికయ్యారు. 'ప్రాథమిక విద్య' అంశంపై ఆయన చిత్రీకరించిన ఛాయాచిత్రం న్యాయనిర్ణేతల ప్రశంసలు అందుకుంది. ఈ పురస్కారాన్ని ఈ నెల 23న హైదరాబాద్ సోమాజిగూడలోని ప్రెస్ క్లబ్‌లో ప్రదానం చేయనున్నారు. ఇదే సమయంలో కర్ణాటకకు చెందిన ఓ మీడియా సంస్థ నిర్వహించిన జాతీయస్థాయి ఛాయాచిత్ర పోటీల్లోనూ శ్రీనివాస్ గౌడ్ తన ప్రతిభను చాటారు. ఆయన చిత్రీకరించిన వార్తా ఛాయాచిత్రం 'ఉత్తమ వార్తా చిత్రం'గా ఎంపికైంది. ఇప్పటికే పలు సందర్భాల్లో ఉత్తమ వార్తా చిత్రాలకు పురస్కారాలు అందుకున్న శ్రీనివాస్ గౌడ్, తాజా విజయాలతో మరోసారి నల్లగొండ జిల్లాకు గుర్తింపు తీసుకొచ్చారు. ఆయన సాధించిన విజయంపై స్థానిక పాత్రికేయులు, సామాజిక కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.





**నకిరేకల్**

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని మెయిన్ సెంటర్ లో ఆయన చిత్రపటానికి ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. సర్దార్ పాపన్న గౌడ్ గారి ధైర్యసాహసాలను, సామాజిక సమానత్వం కోసం చేసిన పోరాటాన్ని స్మరించుకున్నారు. బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన మహనీయుడిగా పాపన్న గౌడ్ గారి సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





**నకిరేకల్ నియోజకవర్గం :-**

కట్టంగూర్ మండలం ముత్యాలమ్మగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు పరమేశ్ గారి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన.,
ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు

అన్వేషనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గొల్ల రమేష్
తెలుగు దినపత్రిక

## ఆట



# తుది జట్టు ఎంపిక తలనొప్పిగా మారింది

### టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్

స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా టీమిండియా ఆడే 600వ టెస్ట్ మ్యాచ్‌కు నాయకత్వం వహించడం చాలా గర్వంగా ఉందని కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అన్నాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ)2027 ఫైనల్ బెర్త్‌ను దక్కించుకోవడమే తమ ముందున్న ఏకైక లక్ష్యమని చెప్పాడు. తుది జట్టు ఎంపిక తలనొప్పిగా మారిందన్నాడు. డబ్ల్యూటీసీ 2027 సైకిల్‌లో భాగంగా శ్రీలంక పర్యటనలో రెండు టెస్ట్‌ల సిరీస్‌కు టీమిండియా సిద్ధమైంది. రేపు( శనివారం) గాలే అంతర్జాతీయ మైదానంలో ఈ మ్యాచ్ ప్రారంభం కానుంది. ఇది భారత్‌కు 600వ టెస్ట్ మ్యాచ్. భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవం నాడే ఈ మ్యాచ్ జరుగుతుండటం ప్రత్యేకంగా నిలిచింది. ఈ సిరీస్‌కు టీమిండియా అన్ని విధాల సిద్ధమైంది. ఈ మ్యాచ్ నేపథ్యంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో శుభ్‌మన్ గిల్ పాల్గొన్నాడు. సిరీస్ గెలిచి డబ్ల్యూటీసీ ఫైనల్ బెర్త్ రేసులో నిలవడమే తమ లక్ష్యమని స్పష్టం చేశాడు. 'కెప్టెన్సీ బాధ్యతల్లో నేను చాలా సౌకర్యంగా ఉన్నా. శ్రీలంకతో టెస్ట్ సిరీస్ గెలిచి వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ ఫైనల్ బెర్త్ ఆశలు సజీవంగా ఉంచుకోవడమే మా లక్ష్యం. డబ్ల్యూటీసీ ఫైనల్ బెర్త్ దక్కాలంటే.. కనీసం మేం ఏడు టెస్ట్‌ల్లో గెలవాల్సిన అవసరం ఉంది. ఇక్కడి నుంచి ఫ్రెష్‌గా మెదలుపెడుతాం. అంతేకాకుండా స్వాతంత్ర్య దినోత్సవం నాడే భారత్ 600వ టెస్ట్ మ్యాచ్ ఆడుతోంది. ఇలాంటి చారిత్రాత్మక పోరుకు సారథ్యం వహించడం నాకు దక్కిన గొప్ప గౌరవం. మెరుగైన ప్రదర్శన చేసేందుకు ఆటగాళ్లకు కాస్త సమయం ఇవ్వాలి. కొందరికీ కాస్త ఎక్కువ సమయం పడుతుంది. అయినా సరే వారికి అండగా ఉంటాం. మూడో స్థానంలో సాయి సుదర్శన్ మెరుగ్గా రాణించాడు. కానీ అతను గాయం కారణంగా తప్పుకోవాల్సి వచ్చింది. బీసీసీఐ సీఓఈ, టీమ్ మేనేజ్‌మెంట్ మధ్య ఎలాంటి గ్యాప్ లేదు. మేం కోరుకున్నంత వేగంగా సాయి సుదర్శన్ కోలుకోలేకపోయాడు. అయితే మా జట్టులోని 15 మంది ఆటగాళ్లపై మాకు నమ్మకం ఉంది. తుది జట్టును ఇంకా ఖరారు చేయలేదు. పేసర్ల ఎంపిక తలనొప్పిగా మారింది. గుర్నూర్ బ్రార్ పాత బంతితోనూ అద్భుతంగా బౌలింగ్ చేయగలడు. బౌన్స్‌ను కూడా రాబడతాడు. అయితే ప్రసిధ్ కృష్ణ వామప్ మ్యాచ్‌లో కూడా సత్తా చాటాడు. సిరాజ్‌తో పాటు రెండో పేసర్ ఎవరా? అనేది తేల్చుకోలేకపోతున్నాం. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని తుది జట్టును ఎంపిక చేస్తాం.'అని శుభ్‌మన్ గిల్ స్పష్టం చేశాడు.






# సర్ఫరాజ్ స్పిన్ ను సమర్ధవంతంగా ఆడగలడు

### టీమిండియా క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్

శ్రీలంకతో టెస్ట్ సిరీస్‌కు ముందు టీమిండియా క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ కీలక వ్యాఖ్యలు చేశాడు. యువ బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్‌కు తన బాధ్యతలపై మేనేజ్‌మెంట్ స్పష్టతనిస్తే ఉప ఖండపు రారాజుగా ఎదుగుతాడని తెలిపాడు. సర్ఫరాజ్ ఖాన్ స్పిన్ బౌలింగ్‌ను సమర్థవంతంగా ఆడగలడని అభిప్రాయపడ్డాడు. శ్రీలంకతో రెండు టెస్ట్‌ల సిరీస్‌కు టీమిండియా సిద్ధమైంది. శనివారం(ఆగస్ట్ 15) నుంచి గాలే ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా తొలి టెస్ట్ మొదలవ్వనుంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2027 ఫైనల్ బెర్త్‌పై ఆశలు సజీవంగా ఉండాలంటే.. ఈ సిరీస్ గెలవడం టీమిండియాకు కీలకం. అయితే భారత జట్టును గాయాల బెడద వేధిస్తోంది. జస్‌ప్రీత్ బుమ్రా, సాయి సుదర్శన్, వాషింగ్టన్ సుందర్, నితీష్ కుమార్ రెడ్డి గాయాలతో జట్టుకు దూరమయ్యారు. సాయి సుదర్శన్ స్థానంలో సర్ఫరాజ్ ఖాన్ జట్టులోకి వచ్చాడు. తాజాగా తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా ఈ సిరీస్ గురించి మాట్లాడిన అశ్విన్.. సర్ఫరాజ్ ఖాన్‌కు తన బాధ్యతల గురించి క్లారిటీ ఇవ్వాలని మేనేజ్‌మెంట్‌కు సూచించాడు. 'సాయి సుదర్శన్ గాయంతో సర్ఫరాజ్ ఖాన్ జట్టులోకి వచ్చాడు. సర్ఫరాజ్‌కు జట్టులో తన పాత్రపై క్లారిటీ ఇవ్వాలి. కొన్ని కండిషన్స్‌లో అతని సామర్థ్యంపై సందేహం ఉంటే ఆ విషయాన్ని అతనికి చెప్పాలి. ఉపఖండం కండిషన్స్‌లోనే నువ్వు రాణించగలవు, అప్పుడే నీకు అవకాశం ఇస్తామని చెప్పాలి.

అన్వేషనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గొల్ల రమేష్
తెలుగు దినపత్రిక

## సినిమా
CINEMA




# అతీంద్రియ శక్తుల హర్రర్ స్టోరీ అగధ

ఈ వారం వరుస చిత్రాలు బాక్సాఫీస్‌కు క్యూ కట్టాయి. వాటిలో 'అగధ' ఒకటి. చిన్నప్పుడే తల్లిదండ్రుల్ని కోల్పోయిన ఓ యువతి మహాదేవి (కామాక్షి భాస్కర్ల). బాబాయ్ (భానుచందర్) దగ్గర వాళ్ల పిల్లలతో కలిసే పెరుగుతుంది. అనుకోకుండా ఓ రోజు ఓ దైవ శక్తి కనిపించి ఆమెను ఓ కొత్త మార్గంలో నడిపిస్తుంది. అప్పట్నుంచి ఆ శక్తి చెంతనే గడుపుతూ పెరిగి పెద్దదవుతుంది. అక్కడికి ఓ సాధువు వచ్చి కొన్ని యంత్ర, తంత్ర విద్యల్ని నేర్పించి, వాటిని ప్రజల మంచి కోసం ఉపయోగించాలని కోరతాడు. అప్పట్నుంచి ప్రజల్ని వేధించే అతీత శక్తుల నుంచి కాపాడుతూ పేరు సంపాదిస్తుంది. అందుకే ఆ చుట్టు పక్కల ప్రాంతాల్లో మహాదేవి అంటే ఎంతో పేరు. అలాంటి మహాదేవిని పెంచిన బాబాయ్ కుటుంబానికి అగధ అనే అతీత శక్తి నుంచి ముప్పు ఏర్పడుతుంది. గర్భంతో ఉన్న బాబాయ్ కూతురు ఆత్మహత్య చేసుకుంటుంది. ఆమెతోపాటు మరిన్ని మరణాలూ చోటు చేసుకుంటాయి. దాంతో తన కుటుంబాన్ని కాపాడుకోవడానికని సొంతూరికి వెళ్లాక అక్కడ మహాదేవికి ఎలాంటి పరిస్థితులు ఎదురయ్యాయి?ఇంతకీ అగధ ఎవరు?మహాదేవి కుటుంబాన్నే లక్ష్యంగా చేసుకోవడానికి కారణమేమిటి?దైవిక శక్తుల అండ ఉన్న మహాదేవికీ, అగధకీ మధ్య పోరాటం ఎలా సాగింది?ఎవరు గెలిచారన్నది చిత్ర కథ. చాలా రోజుల తర్వాత కేవలం భయాన్ని, థ్రిల్‌ని పంచడమే లక్ష్యంగా రూపొందిన సినిమానే... 'అగధ'. థ్రిల్లర్ సినిమాలకి తగ్గ వేగం ఇందులో కొరవడినా... ఆసక్తిని రేకెత్తించే కథా ప్రపంచంతోనూ, గాఢతతో కూడిన సన్నివేశాలతోనూ సినిమా చాలావరకూ లక్ష్యాన్ని అందుకుందీ చిత్రం. దైవ శక్తికీ, చీకటి శక్తికీ మధ్య సాగే పోరాటం చాలా సినిమాల్లో చూసినా అగధ చుట్టూ మలిచిన హారర్ సన్నివేశాలు, ద్వితీయార్థంలో అనూహ్యమైన మలుపులు సినిమాని ప్రత్యేకంగా మార్చాయి. హత్యల వెనకున్న అసలు కారణాల్ని మహాదేవి తనకు తెలిసిన విద్యల్ని ఉపయోగిస్తూ పరిశోధించే తీరు సినిమాకి హైలైట్. అసలు గుహలో ఉన్న అగధ ఎవరనే అంశంతోపాటు, ఆ రోజు గుహలోపల ఏం జరిగిందనే విషయాల చుట్టూ సాగే ద్వితీయార్థంలో అనూహ్యమైన మలుపులు రక్తికట్టిస్తాయి. ముఖ్యంగా కథానాయకుడి పాత్రలో రెండో కోణం, అగధ ఆత్మ తరచూ ఎవరో ఒకరిలోకి దూరిపోయి చేసే హంగామా ఆకట్టుకుంటాయి. అయితే, కథలో ఒక దశ దాటిన తర్వాత ఇన్ని మలుపులా అనిపిస్తాయి. పతాక సన్నివేశాల్లో కాలయంత్రంతో ప్రతినాయకుడిని బంధీగా మార్చడమనే అంశం కొత్తగా ఉంటుంది. మొత్తంగా చాలా రోజుల తర్వాత పూర్తిస్థాయి హారర్ థ్రిల్లర్ సినిమా అనుభూతిని పంచడంలో ఈ చిత్రం విజయం సాధించింది. కథకుడిగా కంటే దర్శకుడిగా సినిమాపై ప్రభావం చూపించారు ఎం.ఎస్.రాజు. అతీత శక్తులతో కూడిన కథా నేపథ్యం ఆసక్తిని రేకెత్తించినా, కథన రచన పాత పద్ధతుల్లోనే సాగింది. నిర్మాతగా ఆయన సినిమాల్లో కనిపించిన ప్రమాణాలకు తగ్గట్టుగానే, దర్శకుడిగా ఈ సినిమాని నాణ్యంగా తెరపైకి తీసుకొచ్చారు.

# ఇరుముడి ప్రీరిలీజ్ వేడుక

మాస్ మహారాజా రవితేజ నటిస్తున్న తాజా చిత్రం 'ఇరుముడి' శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలున్నాయి. కాగా, ఈ చిత్రానికి సంబంధించి మేకర్స్ ఒక క్రేజీ అనౌన్స్‌మెంట్ ఇచ్చారు. సినిమా విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో చిత్ర యూనిట్ ప్రమోషన్ కార్యక్రమాలను వేగవంతం చేసింది.



# శ్రీను వైట్ల దర్శకత్వంలో శర్వానంద్

టాలీవుడ్‌లో మరో ఆసక్తికరమైన క్రేజీ కాంబినేషన్ అధికారికంగా పట్టాలెక్కింది. వైవిధ్యమైన కథలతో ప్రేక్షకులను అలరించే చార్మింగ్ హీరో శర్వానంద్, విలక్షణమైన కామెడీ టైమింగ్‌తో కూడిన ఎంటర్‌టైనర్లను తెరకెక్కించే ప్రముఖ దర్శకుడు శ్రీను వైట్ల దర్శకత్వంలో తొలిసారిగా కలిసి పనిచేస్తున్నారు. వీళ్లిద్దరి కలయికలో రాబోతున్న ఈ సరికొత్త ప్రాజెక్ట్‌పై టాలీవుడ్ వర్గాల్లో మరియు ప్రేక్షకుల్లో ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. అనిల్ సుంకర నిర్మాణంలో ప్రముఖ నిర్మాణ సంస్థ ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ఈ చిత్రం తెరకెక్కుతుండగా తాజాగా ఈ సినిమా టైటిల్‌తో పాటు పూజా కార్యక్రమాలు ఘనంగా జరుపుకున్నారు. ఇక ఈ సినిమాకు మేకర్స్ 'జార్జ్ క్రిష్' అనే క్రేజీ టైటిల్‌ను ఖరారు చేశారు. శ్రీను వైట్ల మార్క్ ఎంటర్‌టైన్‌మెంట్, శర్వానంద్ ఎనర్జిటిక్ యాక్టింగ్ ఈ సినిమాకు ప్రధాన హైలైట్‌గా నిలవనున్నాయి. సినిమా ప్రారంభోత్సవ రోజే విడుదల తేదీని ప్రకటించి మేకర్స్ అందరినీ ఆశ్చర్యపరిచారు. ఇక ఈ పూర్తి స్థాయి వినోదాత్మక చిత్రాన్ని వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రానికి టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నారు. లాంచింగ్ రోజే రిలీజ్ డేట్ అనౌన్స్ చేయడంతో ఈ సినిమాపై ట్రేడ్ వర్గాల్లో కూడా మంచి బజ్ క్రియేట్ అయింది.





Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434